https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 309 | కర్నూలు | గురువారం 21 మార్చి 2024

పేజీలు 8 | వెల రూ.5.00

Published From Kurnool | Vijayawada | Ananthapuram | Kadapa | Chittor | Nellure | Prakasham | East Godavali | West Godavari | Hyderabad




## పిఠాపురంలో

# జనసేనకు భారీ షాక్..

మిగతా 2లో



### వైసిపిలోకి భారీగా చేరికలు -పిఠాపురం జనసేన నేతశేషకుమారి చేరిక

### రాధారంగ మిత్రమండలి వంగవీటి నరేంద్ర కూడా రాక



అమరావతి,మార్చి20 శ్రీ చక్ర న్యూస్, ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్‌సీపీలోకి చేరికలు ఊపందు కున్నాయి. రోజురోజుకీ పార్టీలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో జనసేనకు భారీ షాక్ తగిలింది. జనసేన పార్టీ మాజీ ఇంచార్జి మాకినీడి శేషకుమారి వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాల యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఆమె వైఎస్సార్‌సీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో జనసేన తరపున పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శేషకుమారి పోటీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి. మిథున్‌రెడ్డి, పిఠాపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త వంగా గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాకినీడి శేషకుమారి మీడియాతో మాట్లాడుతూ, గత ఎన్నికలలో 28 వేల ఓట్లు తనకు వచ్చాయని తెలిపారు. 'పవన్ పార్టీకి ఒక నిబద్ధతనేదే లేదు. పవన్‌ను జనం నమ్మే పరిస్థితి లేదు. జనసేనకి అసలు విధివిధానాలే లేవు. పిఠాపురం ప్రజల మనోభావాలను పవన్ అర్థం చేసుకోలేదు. జనాసేనలో అనేక సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయి. సీఎం జగన్‌తో అసలు పవన్‌ను ఎవరూ పోల్చుకోరు. సీఎం జగన్ స్థాయి వేరు. పవన్ చెప్పే సిద్ధాంతాలు మైకుల ముందే పరిమితం. ఆచరణలో ఏమీ చేయరు' అని తెలిపారు.

# మద్యనిషేధం

## హామీ ఏమయ్యింది

### నకిలీ బ్రాండ్లతో సొమ్ముచేసుకున్న వైసిపి

### సర్కార్ తీరుపై మండిపడ్డ తెలుగు మహిళ



విశాఖపట్టణం,మార్చి20శ్రీ చక్ర న్యూస్,

అంచలంచెలుగా మద్యపానం నిషేధిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ ఆ మాట మరచిపోవడంతో పాటు సొంత బ్రాండ్లతో దారుణంగా కల్తీ మద్యాన్ని అమ్మిస్తున్నారని టిడిపి నేతలు మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో మద్యనిషేధంపై ప్రజలకు సమాధానం చెప్పాలని టిడిపి మహిళ అనిత డిమాండ్ చేశారు. ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేపట్టడం దారుణమని, ఊరు పేరు లేని నాశిరకం మద్యంతో పేదల ఆరోగ్యం నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మద్యం అధిక ధరల కారణంగా పేదలు సారాకు అలవాటుపడి ప్రాణాలు కొల్పోతున్నారన్నారు. అనేక చోట్ల సారా మరణాలు సంభవించినా చలనం లేదన్నారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేధించాలని, జగన్ ప్రభుత్వం ప్రధాన ఆదాయ వనరుగా మద్యాన్ని మలుచుకుని కల్తీలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని టీడీపీ నేతలు విమర్శించారు. ఇటీవలి కాలంలో కల్తీ సారాతో మృతి చెందారని చెబుతుంటే సీఎం

మిగతా 2లో

# విద్యార్థులకు అలర్ట్..

## తెలంగాణలో పాలిసెట్ వాయిదా




# అలర్ట్..

## ఉత్తరాంధ్రలో రేపు కూడా వర్షాలు




## నేను జనసేనలో కాదు..

## మీరే వైసిపిలో చేరండి

### పవన్ వ్యాఖ్యలపై వంగా గీత కౌంటర్



మిగతా 2లో పేజీలో



పిఠాపురం,మార్చి20 శ్రీ చక్ర న్యూస్,

: వైసిపి నేత వంగా గీతను జనసేనలో చేరాలంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఆమె కౌంటర్ ఇచ్చారు. తను కూడా పవన్ ను వైసీపీలోకి ఆహ్వానిస్తే ఎలా ఉంటుందంటూ పేర్కొన్నారు. పవన్ దింపుడు క్లళెం ఆశలు అని ఆమె తెలిపారు. పిఠాపురంలో అన్ని వర్గాల ప్రజలు తనకు మద్దతుగా ఇస్తున్నారని ఆమె వెల్లడించారు. తన మీద పోటీలో ఉన్న ప్రత్యర్థులు వంగా గీత, చలమలశెట్టి సునీల్ కూడా పార్టీలోకి రావాలంటూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేశారు. ప్రజారాజ్యం ద్వారానే వంగా గీత రాజకీయాల్లోకి వచ్చారంటూ పవన్ కామెంట్ చేశారు. కానీ వాస్తవానికి పవన్ కల్యాణ్ సినీ అరంగేట్రానికి ముందు నుంచే వంగా గీత రాజకీయాల్లో ఉన్నారు. పిఠాపురంలో పోటీ చేసే అంశంపై మాట్లాడే క్రమంలో.. తనపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు కాకినాడ ఎంపీ, వైఎస్సార్‌సీపీ పిఠాపురం అభ్యర్థి వంగా గీత కౌంటర్ ఇచ్చారు. బుధవారం ఉదయం నియోజకవర్గంలో ఎన్నికల

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు

# మోడీ అభినందనలు

- అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్
- ఇరుదేశాల మధ్య సత్సంబంధాల కొనసాగింపునకు అంగీకారం
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి కూడా మోడీ ఫోన్
- యుద్ధ నివారణ చర్యలపై ఇరు దేశాల నేతల చర్చ





న్యూఢిల్లీ,మార్చి20 శ్రీ చక్ర న్యూస్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు.

ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. 'రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశాను. రాబోయే రోజుల్లో భారత్–రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజయం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రొటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు. ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్

మిగతా 2లో

## పిఠాపురంలో జనసేనకు భారీ షాక్..



డబ్బులతో రాజకీయం చేయాలని పవన్ అనుకుంటున్నారని పిఠాపురం నియోజకవర్గం? వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత అన్నారు. ఆమె బుధవారం మీడియాతో మాట్లాడారు. 'మేము గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే ఓట్లేయమని అడుగుతాం. కాపు కుల మహిళా నేతగా పిఠాపురంలో నాకు మంచి ఇమేజ్ ఉంది. నాకు బంధువులు, స్నేహితులు పిఠాపురంలో చాలా ఎక్కువ. నన్ను తన పార్టీలోకి రమ్మనటం పవన్ అవివేకం. పవన్‌ను కూడా నేను మా వైఎస్సార్‌సీపీలోకి రమ్మంటే బావుంటుందా?. సీఎం జగన్ మీద జనానికి నమ్మకం ఉంది. ఆయన్ను ఢీకొనలేక మిగతా పార్టీలన్నీ కలిసి పోటీ చేస్తున్నాయి. అయినా గెలుస్తామన్న నమ్మకమే వారికి లేదు. పవన్‌కు అసలు రాజకీయాలపై క్లారిటీ లేదు. జనం డబ్బులకు అమ్ముడు పోతారని పవన్ వ్యాఖ్యలు చేయటం సరికాదు' అని వంగా గీత అన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రాధా-రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, రాధా-రంగా మిత్రమండలి సభ్యులు షేక్ బాబు, ఇమ్రాన్ రజా, పి.నరేంద్ర, నాగశ్రీనివాస్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన అనంతరం వంగవీటి నరేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు అనైతికమంటూ మండిపడ్డారు. కూటమి ఏర్పడింది ప్రజలు కోసం కాదు.. వారి స్వార్థం కోసం. ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ఏనాడూ ఆలోచించ లేదు. రంగాను హత్య చేసిన టీడీపీతో పవన్ వెళ్లడం ఏంటి?. పవన్ వెంట కాపులెవరూ ఉండరు అంటూ వంగవీటి నరేంద్ర తేల్చిచెప్పారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన

### జగన్ ఓటమే లక్ష్యంగా ఎన్‌డిఎకు మద్దతు

### లోక్‌సత్తా అధినేత జయ ప్రకాశ్ నారాయణ



అమరావతి,మార్చి20 ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన కొనసాగుతోందని లోక్ సత్తా అధినేత జయ ప్రకాశ్ నారాయణ మండిపడ్డారు. ఈ క్రమంలో జగన్‌ను ఓడించడమే లక్ష్యంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇస్తున్నామని బుధవారం నాడు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీతో కలిసి బరిలోకి దిగుతామని జేపీ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితులు మరింత దిగజారాయని జయప్రకాశ్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులాల మధ్య పోరాటం జరుగుతోందని వివరించారు. వైసీపీ వైపు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉంటే, కమ్మ, కాపులు విపక్షాల వైపు ఉన్నారని పేర్కొన్నారు. సుపరిపాలన అంటే సంక్షేమం మాత్రమే కాదన్నారు. అభివృద్ధి చేస్తేనే మంచి పాలన ఇచ్చినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. అప్పులు తీసుకొచ్చి సంక్షేమం కోసం ఖర్చు చేయడం సరికాదని జేపీ సూచించారు.

సంక్షేమమే పాలన అనుకుంటే ఆ దేశం, రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయం అని హెచ్చరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అంటారు. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించాలని జయప్రకాశ్ నారాయణ సూచించారు. పేదరికం సమూలంగా వెళ్లిపోవాలని, అప్పుడే అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. సంక్షేమం అంటే తాత్కాలిక ప్రయోజనాలు అని, అభివృద్ధి అంటే దీర్ఘకాలిక సంపద సృష్టించడం అని జయప్రకాశ్ నారాయణ వివరించారు. ఉపాధి కల్పించి, పెట్టుబడులు అందజేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కులాల గురించి ఎక్కువ ప్రస్తావన జరగడం విచారకరం అని జయప్రకాశ్ నారాయణ అభిప్రాయపడ్డారు. కులాలకు అతీతంగా పనిచేసే నేత లేరని పేర్కొన్నారు. గతంలో చాలామంది నేతలు కుల మతాలకు అతీతంగా సమాజం కోసం పనిచేశారని వివరించారు. కొందరు మూర్ఖులు, అజ్ఞానులుగా మారారని ధ్వజమెత్తారు. తప్పు ఎత్తి చూపితే చాలు కులం, మతం, ప్రాంతం పేరు తెరపైకి తీసుకొస్తు న్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వారు నియంతలా వ్యవహరిస్తున్నారని జేపీ మండిపడ్డారు. మద్దతుగా ఉంటే పూల బాట, ప్రత్యర్థిగా ఉంటే ముళ్ల మార్గంగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలదే.. మన డబ్బు మన హక్కు అని వివరించారు. 'దేశానికి, ప్రజలకు మంచి జరగాలంటే ఆర్థిక ప్రగతి అవసరం. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి మాట లేకుండా పోయింది. ఐదేళ్లలో ఏపీ పేరు దిగజారిపోయింది. పెట్టుబడులు పెట్టేందుకు భయపడే పరిస్థితి వచ్చింది. దోపిడీ చేస్తూ.. సంక్షేమ పథకాలు అమలు చేశామని చెబుతున్నారు. ప్రజా పాలన ఇది కాదు అని' జేపీ ధ్వజమెత్తారు. ఒడిశా కన్నా దారుణంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మారిందని జేపీ మండిపడ్డారు. 'ఒడిశాలో రూ.26 వేల కోట్ల రెవెన్యూ ఉంది. అవసరం మేరకు అప్పులు చేస్తారు. హంగు లేదు.. ఆర్భాటం లేదు. ప్రచారం అంతకన్నా లేదు. ఆర్థికాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన సుపరిపాలన అందుతోంది. సంస్కరణలు సాధ్యం కాదు అనేవారు అవినీతి పరులు, అసమర్థులు. వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉండి రెవెన్యూ పెంచుకోలేక పోయారు. కుల, మతం, హింస రాజ్యమేలిన ఉత్తర ప్రదేశ్ తీరు కూడా మారింది. ఏపీ పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది అని' జేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## నేను జనసేనలో కాదు..మీరే వైసిపిలో చేరండి

(మొదటి పేజి (తరువాయి)

ప్రచారం నిర్వహించిన ఆమె.. పవన్‌వి దింపుడు కళ్లెం ఆశలని పేర్కొన్నారు. 2009లో పిఠాపురం నుంచి ప్రజారాజ్యం తరఫున వంగా గీత గెలిచారు. ఆమె వైఎస్సార్‌సీపీ వీడి జనసేనలోకి రావాలని ఆశిస్తున్నా అంటూ పవన్ నిన్న మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై వంగా గీత కౌంటర్ తాజాగా స్పందించారు. 'నేను కూడా పవన్‌ను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తే ఎలా ఉంటుంది?' అని అన్నారామె. '2009 కంటే ముందు నుంచే నేను రాజకీయాల్లో ఉన్నా. 2009లో చిరంజీవి నాకు అవకాశం ఇచ్చారు. పిఠాపురంలో గెలుపుపై పవన్‌వి దింపుడు కళ్లెం ఆశలు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు నాకే ఉంది' అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. పిఠాపురంలో పవన్ పోటీ వేళ జనసేనకు ఇవాళ పెద్ద షాకే తగలబోతోంది. నియోజకవర్గ నేత మానినీడు శేషు కుమారి వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారు. సీఎం జగన్ సమక్షంలోనే ఆమె వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకోబోతున్నట్లు తెలుస్తోంది.పవన్ మొదటి సినిమా 1996లో వచ్చింది. కానీ దానికి రెండేళ్ల ముందే(1994 )వంగా గీత పిఠాపురంలో ఎమ్మెల్యేగా పోటీ చేశారు.

## మద్యనిషేధం హామీ ఏమయ్యింది

(మొదటి పేజి (తరువాయి)

జగన్ మాత్రం అందరూ సహజ మరణాలతో నే మృతి చెందారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మద్యంతో రూ.25వేల కోట్ల ఆదాయం వస్తుందని మరో రెండు రకాల ట్యాక్స్‌లతో కలిపితే రూ.32వేల కోట్లు వస్తుందన్నారు. కల్తీ బ్రాండ్లు పెట్టి ఇష్టాను సారంగా రేట్లు పెంచారన్నారు. మద్యం ధరలు పెరగటం వలన నాటుసారా తయారీ పెరిగిందన్నారు. ప్రభుత్వం మద్య విధానం హాస్యాస్పదంగా ఉందని మహిళా నేత అన్నారు.

సంపూర్ణ మద్యపాన నిషేధం ఎక్కడ అని ప్రశ్నించారు. ఎన్ని కల ముందు ఆర్భాటంగా మద్యాన్ని దశల వారీగా నియంత్రిస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రస్తుతం మహిళల మెడల్లో పసుపు తాడులు తెంపుతున్నారన్నారు. ప్రభుత్వం కళ్లు తెరిచి కల్తీసారాను అరికట్టాలన్నారు. అనేక ప్రాంతాల్లో వైసీపీ నేతలు నాటుసారా తయారు చేసి విచ్చల విడిగా అమ్ముతున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం మద్యం వ్యాపారాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని విమర్శించారు. మద్య నిషేధం అమలుచేయలేని వైకాపాను ఓడించాలని హెచ్చరించారు.

## తెలంగాణలో పాలిసెట్ వాయిదా

, హైదరాబాద్:తెలంగాణలో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలిసెట్) వాయిదా పడింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పరీక్షను వాయిదా వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది.షెడ్యూల్ ప్రకారం మే 17న పాలిసెట్ పరీక్ష జరగాల్సి ఉండగా.. మే 24న నిర్వహించనున్నట్లు పేర్కొంది.

ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణా మండలి కార్యదర్శి ఎ.పుల్లయ్య ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కాగా దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహించనున్నారు.. తెలంగాణలో నాలుగో విడుతలో మే 13న ఎన్నికలు జరుగనున్నాయి. అదే రోజు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి కూడా పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది.

## అలర్ట్.. ఉత్తరాంధ్రలో రేపు కూడా వర్షాలు

విశాఖపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల్లో రేపు(గురువారం)కూడా తేలికపాటి వర్షాలు నమోదవుతాయని విశాఖ తుపాను హెచ్చరిక కేంద్రం డైరెక్టర్ సునంద వెల్లడించారు.రేపు పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం నుంచి పూర్తిగా పొడి వాతావరణం ఉంటుందని, ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి చేరుకుంటాయన్నారు. నిన్న గరిష్టంగా విజయనగరం జిల్లా గరివిడిలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఈ రోజు అనకాపల్లిలో ఐదు సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెలాఖరు వరకు ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలోనే ఉంటాయి. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని సునంద తెలిపారు.

# అడ్డూఅదుపులేని బంగారం ధరలు

### అంతర్జాతీయ ప్రభావం కారణమంటున్న వ్యాపారులు

న్యూఢిల్లీ,మార్చి20: అమెరికన్ సెంట్రల్ బ్యాంక్ సమావేశం నేపథ్యంలో డాలర్ విలువ పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి వెనక్కు తగ్గింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,157 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం 22 కేరెట్లు ధర 420 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి 24 కేరెట్లు ధర 460 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 340 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు 300 పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో్ల ఇవాళ బంగారం, వెండి రేట్లు ఇలావున్నాయి. ల్గ÷దరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 60,800 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర 66,330 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 49,740 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 80,300 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర 60,800 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర 66,330 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 49,740 వద్దకు చేరింది

. ఇక్కడ కిలో వెండి ధర 80,300 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది. దేశంలోని వివిధ నగరాల్లో పసిడి ధరలు గమనిస్తే ..చెన్నైలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 61,350 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 66,930 కి చేరింది. కోయంబత్తూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది.ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర ? 60,800 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 66,330 కి చేరింది. పుణెలోనూ ఇదే రేటు అమల్లో ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 60,950 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 66,480 గా నమోదైంది. జైపుర్, లఖ్‌నవూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది. పసిడి, వెండి, ప్లాటినం సహా అలంకరణ లోహాల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే అనేక పరిణామాల మీద ఈ మార్పులు ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరగడం లేదా తగ్గడం వల్ల మన దేశంలో ధరలు మారుతుంటాయి. ప్రపంచ మార్కెట్‌లో అలంకరణ లోహాల రేట్లు పెరగడానికి, తగ్గడానికి చాలా కారకాలు పని చేస్తాయి. ద్రవ్యోల్బణం, ప్రపంచ కేంద్ర బ్యాంకుల వద్ద బంగారం నిల్వలు, వడ్డీ రేట్ల పె రుగుదల లేదా తగ్గుదల, వివిధ జ్యువెలరీ మార్కెట్లలోని డిమాండ్‌లో హెచ్చుతగ్గులు వంటి ఎన్నో అంశాలు అలంకరణ లోహాల ధరలను ప్రభావితం చేస్తాయి.

# సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు బ్రెయిన్ సర్జరీ

### ఢిల్లీ అపోలో ఆస్పత్రిలో విజయవంతంగా చికిత్స - కోలుకుంటున్నారని వెల్లడించిన వైద్యులు

న్యూఢిల్లీ,మార్చి20 ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక నాయకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు న్యూఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో అత్యవసర బ్రెయిన్ సర్జరీ జరిగింది. గత నాలుగు వారాల నుంచి తీవ్ర తలనొప్పితో బాధపడుతున్న ఆయన్ను పరిశీలించగా.. మెదడులో భారీ రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈనెల 17వ తేదీన బ్రెయిన్ సర్జరీ చేశామని, ఈ ఆపరేషన్ విజయవంతం అయ్యిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం సద్గురు ఆసుపత్రిలో పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటున్నారని స్పష్టం చేశారు. అపోలో ఆసుపత్రిలోని సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ వినిత్ సూరి ఈ సర్జరీకి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తీవ్ర తలనొప్పితో ఆయన ఆసుపత్రికి వచ్చినప్పుడు తాము స్కాన్ నిర్వహించామని.. రిపోర్ట్‌లో సద్గురు మెదడులో రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు తేలిందని చెప్పారు. తన రోజువారి కార్యకలాపాల్లో తలనొప్పి సమస్యను సద్గురు పెద్దగా పట్టించుకోలేదని.. అయితే మార్చి 15న నొప్పి మరింత తీవ్రమవ్వడంతో తనని సంప్రదించారని అన్నారు. అప్పుడే ఏదో చెడు జరుగుతోందన్న విషయాన్ని తాను గ్రహించానన్నారు. మార్చి



17న సద్గురు నాడీ సంబంధిత స్థితి వేగంగా క్షీణించిందని, దాంతో ఆయనకు వాంతులు అయ్యాయని చెప్పారు. అప్పుడు ఆయన ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. స్కాన్ చేశామన్నారు.ఆ రిపోర్ట్ ఆధారంగా సద్గురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారన్న విషయం తేలిందని.. దీంతో కొన్ని గంటల్లోనే ఆయనకు మెదడు శస్త్రచికిత్స చేశామని డాక్టర్ వినిత్ సూరి వెల్లడించారు. ఆ సర్జరీని వినిత్ సూరి, ప్రణవ్ కుమార్, సుధీర్ త్యాగి, ఎస్ ఛటర్జీ నేతృత్వంలోని వైద్యుల బృందంలో నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగా ఉన్నారని.. మెదడు, శరీరం, వైటల్ పారామీటర్స్ సాధారణ స్థితికి చేరుకున్నాయని చెప్పారు. తాము ఊహించిన దానికంటే వేగంగా ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోందని చెప్పారు. మరోవైపు.. అపోలో ఆసుపత్రిలోని న్యూరో సర్జర్లు తన పుర్రెను కోసి ఏదో శోధించేందుకు ప్రయత్నించారని, కానీ వాళ్లు ఏమీ కనుగొనలేకపోయారంటూ సర్జరీ అనంతరం సద్గురు ఛలోక్తులు పేల్చారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

(మొదటి పేజి (తరువాయి)

రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోదీ బుధవారం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోదీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. 2023 మేలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరువురు నేతలు వ్యక్తిగతంగా భేటీ కావడం అదే తొలిసారి. జెలెన్స్కీకి ఫోన్ చేసే కంటే ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి

ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

# స్ట్రాంగ్ రూమ్ లను పటిష్టంగా ఉండేలా ఏర్పాటు చేయండి

## రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎస్పీ కృష్ణకాంత్



కర్నూలు, మార్చి, 20(శ్రీచక్ర): సాధారణ ఎన్నికలకు సంబంధించిన రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు.బుధవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్స్ ,కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా జిల్లా ఎస్పీ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాయలసీమ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ బ్లాక్, లైఫ్ సైన్స్ బ్లాక్, లైబ్రరీ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్ బ్లాక్ లో పాణ్యం, కోడుమూరు, ఆలూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో కర్నూలు, ఆదోని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ హాల్ లు, లైబ్రరీ బ్లాక్ లో మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో స్ట్రాంగ్ రూములకు సంబంధించి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ హాలుకు సంబంధించి ఇంకా కొన్ని రూములలో వేస్ట్ మెటీరియల్ ఉందని వాటిని తక్షణమే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ర్యాక్ లు కూడా భద్రతతో కూడిన గదిలో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా కొన్ని గదులు చిన్నగా ఉన్నాయని వాటి మధ్యలో ఉన్న పార్టిషన్ గోడలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, డిటిసి శ్రీధర్, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, టౌన్ డిఎస్పీ విజయశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఇచ్చే నాయకుడిని ఎన్నుకోవాలి

## - టిడిపి అభ్యర్థి టి.జి భరత్



కర్నూలు, మార్చి 20(శ్రీచక్ర):మొదటిసారి ఓటు వేసే వారందరూ మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని నందికొట్కూరు రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ కళాశాలలో వారం రోజుల పాటు జరుగుతున్న ఫిస్టా 2కె24 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం పెట్టుకొని జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించడం చాలా కష్టమైందన్నారు. ప్రతి విద్యార్థి కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాలపై పట్టు సాధించాలని సూచించారు. ఈ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అందరూ గుర్తించాలన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతారన్నారు. యువత భవిష్యత్తుకు మంచి మార్గం చూపేందుకు కర్నూల్లో తాను బాధ్యతగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తమ టిజివి సంస్థల తరుపున దశాబ్దాలుగా ప్రజాసేవ చేస్తున్నట్లు చెప్పారు. అయితే అధికారంలో ఉంటే ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పారిశ్రామికవేత్తగా తనకున్న అనుభవంతో ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తానని చెప్పారు. సరైన నాయకుడు, సరైన ప్రభుత్వం ఉంటే మంచి పాలన అందుతుందన్నారు.

# అల్లా దీవెనలతో ముస్లింలను క్షేమంగా చూసుకుంటా

## బిస్మిల్లా ఫంక్షన్ హాలులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టి.జి భరత్



కర్నూలు, మార్చి 20(శ్రీచక్ర): అల్లా దీవెనలతో కర్నూల్లోని ముస్లింలను క్షేమంగా చూసుకునే బాధ్యత తనదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారం రాత్రి నగరంలోని బిస్మిల్లా ఫంక్షన్ హాలులో టిడిపి నగర అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానాతో కలిసి టి.జి భరత్ పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మహిళలతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ముస్లింలు ఎంతో లబ్ధిపొందుతారన్నారు. ఈ పథకాలన్నీ సక్రమంగా అందాలంటే స్థానికంగా ప్రజలకు సేవ చేసే తనలాంటి నాయకుడు ఉండాలన్నారు. అందుకే రాష్ట్రానికి చంద్రబాబు, కర్నూలుకు తాను అవసరమన్నారు. 2019లో కులం, మతం డ్రామాలో పడి ఓట్లు వేసి ముస్లింలు ఎంతో నష్టపోయారన్నారు. ఇప్పుడు మళ్లీ అలాంటి మాయలో అస్సలు పడొద్దని చెప్పారు. సీఏఏ, ఎన్.ఆర్.సి ఇలా ఏ బిల్లు వచ్చినా తాను అండగా ఉంటానని మాటిస్తున్నప్పుడు ముస్లిం సోదర, సోదరీమణులకు ఆందోళన అవసరం లేదన్నారు. ఒక్క కుటుంబానికి ఎమైనా ఇబ్బంది కలిగినా తన ఎమ్మెల్యే పదవికే రాజీనామా చేస్తానని ఇది వరకే స్పష్టం చేశానని గుర్తు చేశారు. ప్రత్యర్థి పార్టీ నాయకుడు స్థానికేతరుడన్నారు. స్థానికంగా ఉన్న నాకు ఇక్కడి ప్రజలతో ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. వైసీపీ వాళ్లు చెప్పే మాయమాటలు నమ్మొద్దని.. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని టి.జి భరత్ కోరారు. అనంతరం టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక అన్నీ తీసేశారన్నారు. దుల్హన్ కు కొర్రీలు పెట్టారన్నారు. రంజాన్ తోఫా ఇవ్వడం లేదన్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడు వస్తే ఇవన్నీ అమలు చేస్తామన్నారు. కర్నూల్లో ప్రజాసేవ చేసే టి.జి భరత్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ముస్లింలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా మోయినుద్దీన్, రమీజ్, అజ్మత్, ముస్తాక్, ఖాజా, కలాం, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో చేరిన వంగవీటి నరేంద్ర

తాడేపల్లి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్‌సీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. రోజురోజుకీ పార్టీలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రాధా–రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర వైఎస్సార్‌సీపీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, రాధా–రంగా మిత్రమండలి సభ్యులు షేక్ బాబు, ఇమ్రాన్ రజా, పి.నరేంద్ర, నాగశ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెండు స్కూటర్లు ఢీ ఒకరు మృతి





పెద్దకడబూరు, మార్చి 20 (శ్రీచక్ర) : పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోణ, నౌలేకల్ గ్రామాల మధ్య ఎల్లెల్సీ కాలవపై ఎదురెదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీ కొని పెద్దతుంబళం గ్రామానికి చెందిన బసవరాజు (32) అనే యువకుడు బుధవారం మృతి చెందాడు. నౌలేకల్ గ్రామంలో వెలసిన శ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా ఎల్లెల్సీ వెంబడి రహదారిలో రద్దీ ఎక్కువగా ఉంది. రహదారిలో ఎదురెదురుగా వెళుతున్న రెండు స్కూటర్లు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో పెద్దతుంబళంకు చెందిన బసవరాజు అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుప్రక్కల వారు అప్రమత్తమై చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందారు. దీంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై ఎస్ఐ మహేష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# శ్రీ బంగారమ్మ అవ్వకు వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు



పెద్దకడబూరు, మార్చి 20 (శ్రీచక్ర) : పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా బుధవారం వైసీపీ నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, జాము మూకయ్య శ్రీ బంగారమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# మాదిగల సింహగర్జన సభను జయప్రదం చేయండి



పెద్దకడబూరు, మార్చి 20 (శ్రీచక్ర) : కర్నూలులో ఏప్రిల్ 12న జరిగే మాదిగల సింహగర్జన సభను జయప్రదం చేయాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దకడబూరులోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జై భీమ్ ఎమ్మార్పీఎస్ తోనే సాధ్యమన్నారు. మాదిగ హక్కుల సాధనకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. మాదిగల సమస్య పరిష్కారానికి ఏప్రిల్ 12 ఛలో కర్నూలు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మాదిగల సింహగర్జనకు మాదిగ ముద్దుబిడ్డలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన రవి మాదిగ, మండల అధ్యక్షులు మంచోది ఆదాం, మండల ఇన్ చార్జ్ రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు మంచోది బుజ్జప్ప, మండల ప్రధాన కార్యదర్శి దుబ్బన్న, యోహాను, ఆదాం, సిమోను, బాబు, రాజు, మెషేక్ , బాలరాజు, అనీల్, ఆనందు, జాలప్ప, జాన్ , జైపాల్ పాల్గొన్నారు.

# ముస్లింలకు మేలు జరగాలంటే టిడిపి రావాలి

## - కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్



కర్నూలు, మార్చి 20(శ్రీచక్ర): తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లింలందరికీ మేలు జరిగిందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవాంనాడు నగరంలోని మౌర్య ఇన్‌లో 4వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింల కోసం తీసుకొచ్చిన దుల్హన్ పథకానికి ఈ ప్రభుత్వంలో నిబంధనలు పెట్టి అర్హులకు అందకుండా చేశారన్నారు. ప్రతి పేద ముస్లిం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తీసుకొచ్చిన రంజాన్ తోఫాను సైతం ఈ ప్రభుత్వంలో ఇవ్వడం లేదన్నారు. ఇవన్నీ ముస్లింలు గుర్తించాలన్నారు. ఏ విధంగా చూసినా ముస్లింలకు లబ్ధి పొందింది టిడిపి హయాంలోనే అని ఆయన వివరించారు. తమను గెలిపించేందుకు ప్రతి ముస్లిం తరలిరావాలన్నారు. కర్నూల్లో తాను గెలిస్తే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. తమ ప్రభుత్వంలో తీసుకొచ్చే ఉచిత ఇసుక విధానం వల్ల భవన నిర్మాణ రంగంలో పనిచేసే వారందరికీ మేలు జరుగుతుందన్నారు. మున్వార్ ఆధ్వర్యంలో అఫ్సర్, మెహబూబ్, షఫి, హనీఫ్, మాలిక్, ఖాజులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఊట్ల రమేష్, సయ్యద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు లో అరాచక పాలన పోవాలి అంటే టీడీపీ రావాలి

## – మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 20, (శ్రీచక్ర):
ప్రొద్దుటూరు లో అరాచక పాలన పోవాలి అంటే టీడీపీ రావాలి అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన సమక్షంలో 22వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వైయస్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది మైనార్టీలు తెలుగుదేశంపార్టీలోకి చేరగా, వారందరికీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అడ్డుకున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి హైమావతి. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ వైయస్ మహమ్మద్ గౌస్ స్వగృహంలో జరుగుతున్న సమావేశానికి అనుమతి ఉందా అని ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డిని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి హైమావతి ప్రశ్నించారు. తాము పబ్లిక్ ప్లేస్ లో సమావేశం ఏర్పాటు చేయలేదని మా స్వగృహంలో ఏర్పాటు చేసుకున్న సమావేశానికి పర్మిషన్ ఎందుకు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్తానని ఆమె వివరించి అక్కడ నుండి వెళ్లి పోయారు.

# 85 సంవత్సరాలు కలిగిన వారు ప్రజాసేవకు అర్హులు కారు

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 20, (శ్రీచక్ర):
85 సంవత్సరాలు కలిగిన వారు ప్రజాసేవకు అర్హులు కారు అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 85 సంవత్సరములు పైబడిన వ్యక్తి ప్రజా సేవ చేయగలరా అని ప్రశ్నించారు. ఆయన గతంలో 25 సంవత్సరములు ఎమ్మెల్యే గా వున్న సమయంలో అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని, ఇప్పుడు వయోరీత్యా ఆయన అభివృద్ధి చేయలేరన్నారు. తాను ఆయన వయస్సును విమర్శించడం లేదని, ఈ వయస్సులో పోటీ చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత టిడిపి పాలనలో హామీలను నెరవేర్చునట్లు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.

# ఉత్తుత్తి పట్టాలు ఇవ్వడం ఎందుకు పేదలను మోసం చేయడం ఎందుకు...?



పామూరు మార్చ్ 20 శ్రీ చక్ర
సాక్షాత్తు తహసిల్దార్ ఇచ్చిన పట్టాలే ఇనెలిజిబుల్ అని సంబంధిత సచివాలయ సిబ్బంది చెప్పగానే ఆశ్చర్య పోవడం ఆ మహిళ వంతు అయినది. వివరాల్లోకెళితే పట్టణంలోని తూర్పు వీధికి చెందిన ఉప్పలపాటి పద్మనాభం భార్య ఉప్పలపాటి సునీత కు ప్రభుత్వం చిలకపాడు వద్ద వేసిన లేఔట్ లో ఇంటి పట్టాను మంజూరు చేయడం జరిగింది.?

అప్పటి తాసిల్దార్ సంతకం చేసిన ఇంటి పట్టా ధ్రువ పత్రమును కూడా ఆమెకు అందజేశారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వం ఇంటి పట్టాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలుసుకున్న సునీత సచివాలయం కు వెళ్లి సిబ్బందిని రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా కోరగా నీకు ఇచ్చిన ఇంటి పట్టా ఇనెలిజిబుక్ లిస్టులో ఉందని ఇది రిజిస్ట్రేషన్ చేయుటకు కుదరదని వారు తెలపడంతో అవాక్కవడం ఆమె వంతు అయింది. ఏ కారణం చేత అని ఆమె సిబ్బందిని అడిగిన వారి నుంచి సరైన సమాధానం రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా ఉత్తుత్తి పట్టాలను ఇచ్చి పేదలను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని పలువురు గ్రామస్తులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

# నేటితో హెచ్ డబ్ల్యు సి అన్నదాన కార్యక్రమం కు నాలుగు సంవత్సరాలు పూర్తి

-కుల మతాలకతీతంగా సహకరించిన అందరికీ ధన్యవాదములు.
- డాక్టర్ మౌలానా షరీఫ్



పామూరు మార్చి 20 శ్రీ చక్ర
యాచక ,అనాథ ,నిరుపేదలకు గడచిన నాలుగు సంవత్సరాలుగా అన్నదానం, వస్త్రదానం, మందులు (మెడిసిన్స్) లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ సంస్థ స్థాపించి నేటితో నాలుగు వసంతాలు పూర్తి అయ్యింది అని వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలానా షరీఫ్ అన్నారు. స్థానిక మదర్సానందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితులతో పోరాడి నాలుగు సంవత్సరాలు నిరాకంటంగా సేవా కార్యక్రమాలు నిర్వహిం చడానికి సహకరించిన కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు, ముఖ్యంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసిన అల్లాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కుల మతాలకతీతంగా స్థానిక మదర్సా మసీదు నందు అవసరార్థ పేదలకు ధన సహాయం, వస్త్ర సహాయం చేసినట్లు ఆయన తెలిపారు.

# 2000 చేరువులో బియ్యం బస్తాధరలు (మొదటి రకం 25 కేజీలు)

గతంతో పోలిస్తే 80% బియ్యం ధరలు పెరిగాయి అంటున్న వినియోగదారులు.



పామూరు మార్చి 20 శ్రీ చక్ర
గతంలో సుమారు ఆరు నెలల కిందట 25 కేజీల బియ్యం ధరలు 1000 నుంచి 1200 ఉంటే నేడు మాత్రం అమాంతంగా 1800 పైగా ధరలు పలుకుతుండడం వల్ల సాధారణ మధ్యతరగతి ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. హద్దు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యవసరాల సరుకులకు తోడు నిత్యం అవసరమయ్యే బియ్యం ధరలు ఇంతలా పెరగడం సాధారణ మధ్యతరగతి కుటుంబాలపై పెనుబారంగా మారింది. ఈ ధరల ప్రభావం దినసరి కూలీ చేసుకునే వారిపై మూలిగే నక్కపై తాటికాయ పట్టు చందంగా తయారైంది. రోజంతా పనిచేస్తే 500 నుంచి 700 వరకు దినసరి కూలీలు సంపాదిస్తే ఆ మొత్తానికి కనీసం పప్పు రకాలు మూడు కేజీలు కూడా రాని పరిస్థితి నెలకొన్నది. కొంతలో కొంత ఈ మధ్యకాలంలో కూరగాయల ధరలు అదుపులో ఉండడంతో కొంతమేర ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. శ్రీనివాసులు దినసరి కూలి మాట్లాడుతూతనకు వచ్చే దినసరి కూలీ కన్నా దినసరి ఖర్చుఎక్కువ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బియ్యం ధరలు 1000 ఉండేవని నేడు మొదటి రకం బియ్యం కావాలంటే 1800 పైగా ధర పలుకుతుందని ఒకేసారి తన కుటుంబం పై రెట్టింపు భారం పడుతుందని అన్నారు. రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల పై ఈ ధరల భారం తీవ్రం అయిందని అన్నారు. గతంలో నెలవారి వచ్చే ఖర్చు కన్నా ఇప్పుడు సుమారు రెండింతలు అవుతుందని, ప్రతినెలా ఎంతోకొంత బాకీ పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పేద కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం బియ్యం మరియు నిత్యవసరాల ధరలను అదుపులో ఉంచాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

# అంబటి కాంతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన దద్దాల, యాదాల



పామూరు మార్చి 20 శ్రీ చక్ర
వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి మాతృమూర్తి అంబటి కాంతమ్మ (85)స్వర్గస్తులయ్యారు. సమాచారం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, పామూరు మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు,
ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ అబ్దుల్, దోబగుంట్ల ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసులు రెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు లు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



ప్రొద్దుటూరు, మార్చి 20, (శ్రీచక్ర): మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ వివేకానంద నగర్ లో బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరిన దాదాపు 70 కుటుంబాలు పార్టీలో చేరాయి.
వీరందరికీ వారు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, కానీ ప్రస్తుత వైసీపీ హయాంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తమ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేశారని వివరించారు. ఎమ్మెల్యే గా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని, సీఎం గా జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కాసారపు సుబ్బారావు, కవిత, సుబ్బమ్మ, లక్ష్మి, గంగమ్మ, నాగరాజు, భరత్, చందు, వెంకటేష్, శ్రీను, శ్రీరాములు కాశి పీరార్ సుబ్బయ్య కృష్ణ రమణ గంగాధర్ రాజా శ్రీను కిరణ్ వున్నారు.

# కీర్తిశేషులు బొల్లా లక్ష్మీదేవి దశదిన కార్యక్రమం లో పాల్గొన్న టిడిపి నాయకులు



పామూరు మార్చి 20 శ్రీ చక్ర
కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రి చౌదరి (బి ఎం సి) తల్లి కీర్తిశే ్షులు లక్ష్మీదేవి దశదిన కార్యక్ర మం వారి స్వగ్రామం పుట్టమ నాయుడు పల్లి లో జరిగింది. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, తడికిమల్ల సుబ్బారావు, కోటిరెడ్డి, గోళ్ళ వెంకటేశ్వర్లు, పాలపర్తి వెంకటేశ్వర్లు, గల్లా చెన్నయ్య, ఇర్రి శ్రీనివాస్ రెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు బెంగళూరు, బత్తుల సత్యనారాయణ, దేవరపు మాల్యాద్రి, మల్లికార్జున, గుత్తి మహేష్, కోడిగుంపల నాయబ్ రసూల్, సరాబు చంద్ర తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# నిబంధనలు లపాటించకపోతే చర్యలుతీసుకుంటాం

## - ఎర్రగొండపాలెం ఎస్సై



యర్రగొండపాలెం మార్చి 20 (శ్రీచక్ర ): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎర్రగొండ పాలెం ఎస్సై సుదర్శన్ మంగళవారం తెలిపారు. గతేడాది కంటే ప్రమాదాల సంఖ్య తగ్గేలా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. వాహన చోదకులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించి సరుకులు, ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు



యర్రగొండపాలెం మార్చి 20 (శ్రీచక్ర ): ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలోని డా. బీఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో బుధవారం ఎన్నికల విధులకు సంబంధించి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనింగ్ అధికారులు పి. విశేశ్వర రావు, ఎల్. శంకర్ నారాయణ రెడ్డి, మరియు ఆర్. ఓ డా. పి. సుశీల పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఐదు మండలాల ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: శ్రీలేఖ



యర్రగొండపాలెం మార్చి 20 (శ్రీచక్ర ): ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని రిటర్నింగ్ అధికారి శ్రీలేఖ తెలిపారు. ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేశామన్నారు. 16 మంది నోడల్ అధికారులను ఎన్నికల సంఘం నియమిం చిందన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసు కునేందుకు సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.

యర్రగొండపాలెం లో

## భారీగా గంజాయి పట్టివేత




యర్రగొండపాలెం మార్చి 20 (శ్రీచక్ర ): ఎర్రగొండపాలెం మండలం గంగుపల్లి గ్రామానికి చెందిన కెసినపల్లి బ్రమ్మయ్య తనకున్న 5 ఎకరాల పొలంలో కంది పంటతో పాటు అత్యాశకు పోయి 300 గంజాయి మొక్కలను నాటాడు. 282 గంజాయి మొక్కలను గుర్తించి ధ్వంసం చేసి స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ డిఎస్పీ సిహెచ్ దుర్గాప్రసాద్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. వాటి విలువ 3లక్షల విలువ ఉంటుందన్నారు. సెబ్ సిఐ పి. నాగేశ్వరరావు, విఆర్వో దినావలి, సెబ్ సిబ్బంది ఉన్నారు.

## మాచర్ల రోడ్ లో పాదాచారుణ్ణి ఢీ కొన్న బైక్



యర్రగొండపాలెం మార్చి 20 (శ్రీచక్ర ): ఎర్రగొండపాలెం మాచర్ల రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదం, తన ఇంటికి వెళ్లేందుకు గుర్రం నాగయ్య రోడ్డు దాటుతుండగా ఐటివరానికి చెందిన యువకుడు,ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యా యి,సంఘటన స్థలంలో ఉన్న గ్రామస్తులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం చేరవేశారు, సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

**- వైద్యం అందుబాటులో ఉండాలి**

**- మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి**

**- బియ్యం కల్తునూరులో ఇవ్వకుండా జీడిగుప్పలో ఇవ్వడం న్యాయమా..!**





విఆర్ పురం, ఫిబ్రవరి15 (ప్రజా ప్రతిభ) :వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్యలు రాకుండా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తే మండలంలో సమస్యలు పరిస్కారమౌతాయని జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఎంపీపీ కారంలక్ష్మీ సూచించారు. గురువారం విఆర్ పురం మండల కేంద్రంలోని మండల పరిషత్ మీటింగ్ హాల్లో ఏ.పి.పి. అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ జై సర్పంచ్ పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. కల్తూనూరులో ఇవ్వాలసిన బియ్యాన్ని జీడిగుప్పలో ఇవ్వడం సబబుగా ఉందా అని వారు అధికారులను ప్రశ్నించారు. బియ్యం కోసం ఒక్కొక్కరు 200/-రూపాయలు ఖర్చు చేస్తున్నారని, ఇది న్యాయంగా ఉంద అని ప్రశ్నించారు. ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు డోర్ టు డోర్ బియ్యాన్ని అందించాలని సూచించారు. చిన్నమట్టపల్లి స్కూల్లో మిడ్డే మిల్స్ ఆయాలకు బియ్యం సప్లై చేయాలని ఎం.పి.టి.సి పూనెం ప్రదీప్ కుమార్ అధికారులను నిలదీశారు. ప్రభుత్వ వైద్య శాలలో మెరుగైన వైద్యం అందించాలని, రోగులపై నిర్లక్ష్యంగా వ్యవరిస్తే ఊరుకోమని అన్నారు. ఎమర్జెన్సీ కేసులు కోతులగుట్టకు పంపి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రజల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎం.పి.డి.ఓ. ఫణీంద్ర రెడ్డి, ప్రజా ప్రతినిధులు రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మీ, ములకనపల్లి సర్పంచ్ సవలం మారయ్య సర్పంచ్ పిట్టా రామారావు, గ్రామ సచివాలయ సెక్రెటరీ, తదితర అంశాల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ కి ఓటు వేయమనే వారు ఈ ప్రశ్నలకు. సమాధానం చెప్పాలి



మాదిగ రాజ్యాంగ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ( గడ్డం భాస్కర్ మాదిగ డిమాండ్ చేస్తున్నాడుఅన్ని కార్పొరేషన్స్ కి నిధులు కేటాయించి మాదిగ కార్పొరే షన్ కి నిధులు ఎన్ని కేటాయించారు, లోన్స్ ఎన్ని ఇచ్చారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు మాదిగ చెప్పాలి లిడ్క్యాప్ ని ఎందుకు అభివృద్ధి చేయలేదు, లిడ్క్యాప్ నిధులతో మాదిగలు ఆర్థిక అభివృద్ధి పొంది యువ పారిశ్రామిక వేత్తలుగా తయారు కావొచ్చు. ఎస్సీ /ఎస్టీసబ్ప్లాన్ నిధులను ఉపయోగించి మాదిగ పల్లెలో ఉన్న సమస్యలన్నీ తీర్చవచ్చు. కానీ వాటిని దారి మళ్లిస్తు న్నారు. మాదిగలు మీటింగ్ పెట్టు కోవటానికి మాదిగ భవన్ నిర్మాణం ఎందుకు చేయలేదు ?

బాబూజీ పార్క్ కి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాలు స్థలం ఎందుకు అభివృద్ధి చేయలేదు. ఎమ్మార్పీఎస్ పై పూర్తి స్థాయిలో కేసులు ఎందుకు ఎత్తివేయ లేదు. కొమ్మూరి కనకారావు మాదిగ చెప్పాలి వైసీపీ ది. మాదిగ మేధావులారా ఎస్సీ వర్గీకరణ కు కీలక సమయంలో అండగా నిలబడని మన మేనమామ. మాదిగలు ఆర్థిక అభివృద్ధి చెందకూడదు అనే కుట్ర ను మాదిగ సమాజం, వైసీపీ నాయకులు, సాను భూతి పరులు, యువత, విద్యార్థిలోకం గుర్తెరిగి మన జాతి బిడ్డల భవిష్యత్తు కోసం ఓటు అనే ఆయుధాన్నిబలంగా ఉపయోగించండి.

# ప్రతి అడుగు ప్రజా సంక్షమం కోసమే

**- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

- ప్రతి ఒక్కరి ఆలోచించి ఓటు వెయ్యాలిలి
-విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి.
-ఆత్మకూరు నియోజకవర్గం.



మార్చి 20. ( శ్రీ చక్ర.) జగనన్న ప్రభుత్వంలో ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగిందని, ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర బుధవారం అనంతసాగరం మండలం కె వడ్డీపాళెం, కొత్తపల్లి, కాకూరువారిపల్లి, వెంగమనా యుడుపల్లి, కచిరిదేవరాయపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇస్తూ పూలు చల్లుతూ ఆప్యాయంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని లయాల్లో ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రజలతో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధిలో రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దగ్గుతుందని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి గడపలోనూ ఆరోగ్య భసరాను షందించారని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, సామాజి కంగా నిలదొక్కుకోవాలనే సమున్నత లక్ష్యంతో ముందుకు సాగారన్నారన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలన్నింటిని మిగిలిన రాష్ట్రాల వారు అమలు చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారని, అయితే మన రాష్ట్రంలోని ప్రతిపక్షాలు మాత్రం దుష్ప్రచారాలు చేస్తూ సంక్షేమ పథకాలతో ఆర్థికంగా నష్టపోతారని చెప్పారని, అయితే ప్రజల్లోకి వారు వచ్చిన తరువాత జగన్నన పథకాల గురించి పూర్తిగా తెలుసుకుని తమ తొలి మెనిఫెస్టో అంటూ ఇవే పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చారని, ఇది ప్రజలంతా గమనించాలని పేర్కొన్నారు. ఐదేళ్లలో జగనన్న సంక్షేమాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు చేసిన మేలు, సంక్షేమాన్ని అందరికి వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలని, మళ్లీ మనందరి సంక్షేమ ప్రభుత్వం వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలకు చేసిన మంచిని వివరించి ఓట్లు అడిగే ధైర్యం ఒక్క జగనన్నకే ఉందని, హామిలన్ని మరచి ప్రజలను ఓటు బ్యాంకుగా మాత్రమే భావించే ఇవేమి అర్థం కావని, రానున్న 2024 ఎన్నికలల్ మళ్లీ వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రజలపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ గ్రామలా పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల కింద 4456 మంది లబ్దిదారులకు రూ.19.87 కోట్లు అందచేయడం జరిగిందిన అన్నారు. విద్యాభివృద్ధి కోసం 8వ తరగతి విద్యార్థులకు 47 మంది రూ.15.51 లక్షల విలువైన ట్యాబ్ లు అందచేశారని, జగనన్న లే అవుట్ కింద రూ.91.80 లక్షలు, స్వంత స్థలాలు కలిగిన వారికి రూ.21.60 లక్షలు అందచేశారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షలు అభివృద్ధి పనులకు అందచేయడం జరిగిందని అన్నారు. రెవెన్యూ సంస్కరణలు, కలెక్టర్ తో జరిపిన ప్రత్యేక సమీక్షలతో 676 మంది రైతులకు సంబంధించిన 565 ఎకరాల్లో భూ సమస్యలు పరిష్కారం జరిగిందని వివరించారు.గత ప్రభుత్వాల పాలనలో నియోజకవర్గంలో ఇంతటి అభివృద్ధి, సంక్షేమం ఏ మేరకు అందచేశారో ప్రజలకు వివరించి ఓట్లు అడిగేందుకు రావాలని, ప్రజలకు కూడా మిమ్మల్ని ప్రశ్నలడిగేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలందరి ఆశీర్వాదంతో తమ కుటుంబం ఆత్మకూరు నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి కోసం సిద్దంగా ఉన్నామని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే జగనన్న సారథ్యంలో మీ అందరూ మెచ్చేలా అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం అందించిన వైసీపీ నాయకులు.



పామూరు మార్చ్ 20 శ్రీ చక్ర
పామూరు మండలం చట్టుమడుగు ఎస్సీ కాలనీకి చెందిన నాలుగో వార్డ్ సభ్యులు కాలేబు బ్రెయిన్ స్ట్రోక్ తో ఒంగోలు వెంకటరమణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పామూరు వైఎస్ఆర్సిపి నాయకులు 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గంధం ఇజ్రాయిల్ ద్వారా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కల్లూరి రామిరెడ్డి, కేతు రమేష్ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, పువ్వాడి రాంబాబు, రామ సుబ్బారెడ్డి, చింతంరెడ్డి బాల వీరాంజనేయులు రెడ్డి, బద్ధిపూడి తిమోతి, జార్జి, అబ్రహం, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు

## పుల్లలచెరువు మండల వైసీపీకి షాక్



యర్రగొండపాలెం మార్చి 20 (శ్రీచక్ర ): ఎఎంసి మాజీ చైర్మన్ ఉడుముల సొంత గ్రామం నుండి భారీ వలసలుపుల్లలచెరువు మండలం వెంకటరెడ్డి పల్లి గ్రామంలో టీడీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, గొగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 50 వైసిపి కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు.వీరిని ఎరిక్షన్ బాబు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి వంటెద్దు పోకడలు నచ్చక, పెత్తందారు వ్యవస్థ ఎక్కువ అయ్యి పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న తమరిని పక్కకు నెట్టేసి ఒక వర్గానికి తాటిపర్తి చంద్రశేఖర్ పనిచేస్తున్నారన్న అభియోగంతో వారు టిడిపిలో చేరారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు, ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, రెంటపల్లి సుబ్బారెడ్డి,శనగ నారాయణ రెడ్డి,గోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాకర్ల కోటయ్య మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మౌలానా షరీఫ్ ను ఘనంగా సన్మానించిన పట్టణ ప్రముఖులు.




పామూరు మార్చి 20 శ్రీ చక్రహ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ అనే సేవా సంస్థను స్థాపించి నిర్విరా మంగా నాలుగు సంవత్సరాల పాటు పేదలకు, వృదులకు, అనాధలకు భోజనం, వస్త్రాలు, వైద్య సౌకర్యాలు కల్పించిన హెచ్ డబ్ల్యు సి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మౌలానా షరీఫ్ ను పట్టణంలోని పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో కూడా పేదలకు భోజనం , వైద్య సౌకర్యాలు అందించిన డాక్టర్ మౌలానా అభినందనీయుడని వారు అన్నారు.

ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ నేటితో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న హెచ్ డబ్ల్యూ సి సంస్థకు అండగా నిలిచిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పట్టణ ప్రముఖులకు, దాతలకు ముఖ్యంగా అల్లాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నాయకులు కార్యకర్తలు, అభిమానులతో భేటీ అయిన పోలవరం వైసిపి అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి



జీలుగుమిల్లీ మార్చి 20 (శ్రీచక్ర) :
జీలుగుమిల్లి మండల వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులతో పోలవరం వైసిపి అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి సమావేశం అయ్యారు.బుధవారం ఉదయం జీలుగుమిల్లి గ్రామంలో మండల వైసిపి అధ్యక్షులు సందా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వై.సి.పి ముఖ్యనాయకులు,కార్యకర్తల సమావేశంలో పోలవరం వైసిపి అసెంబ్లీ అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 12పంచాయతీలకు సంబంధించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఆమె పరిచయం చేసుకున్నారు వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా తెల్లం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ప్రభుత్వంలో మూడు సంవత్సరాలు కరోనా ప్రభావం ఉన్నా సీ.ఎం జగన్ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు.ఏదైతే మీరంతా నమ్మి బాలరాజు అన్నకు ఓటువేశారో ఆయన మాట ఇచ్చినవి అన్నీ చేశారని అలాగే నన్ను కూడా వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదిస్తే మీకు మరింత సేవ చేసుకుంటానని తెలిపారు.అలాగే ఇప్పుడు కూడా నాయకులు,కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు.నాయకులు,కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా మా కుటుంబం అండగా ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గుండుగోలను సహకార బ్యాంకు వద్ద ఉద్రిక్త వాతావరణం

### 9 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ

### విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటన



భీమడోలు మార్చి 20 (శ్రీచక్ర)
మండలం గుండుగోలను సహకార బ్యాంకులో పనిచేస్తున్న 9 మంది ఉద్యోగులను తొలగించిన నేపథ్యంలో సిబ్బంది కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఎటువంటి కారణాలు లేకుండా అప్పటికప్పుడు షోకాజ్ నోటీసులు జారీ చేసి తమన కావాలనే విధుల నుంచి తొలగించారని ఉద్యోగులు ఆందోళనకు దిగారు. కార్యాలయంలోపలకి ఎవరి వెళ్ళకుండా దిగ్బంధం చేసి తమ సమస్య పరిష్కారం చేయాలని నినాదాలు చేశారు. సహకార బ్యాంకు చైర్మన్ నంద్యాల సుబ్బరాజు తమను కావాలనే వేధిస్తూ ఉద్యోగుల పట్ల అనుచిత వైఖరి అవలంబించేవారని ఇప్పుడు కావాలనే సెంట్రల్ కమిటీకి లేనిపోని అబద్ధాలు చెప్పి ఉన్నపళంగా ఉద్యోగస్తులను తొలగించారని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన తీవ్రతరం కావడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని వారి సమస్య పరిష్కారానికి చెప్పడంతో ఉద్యోగస్తులు ఆందోళనగారవించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులు మాట్లాడుతూ సహకార బ్యాంకులో కొంతమంది సస్పెండ్ అయిన వారు కూడా వచ్చి ఉద్యోగస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని , ఈ తొలగింపు విషయం కోర్టులో ఉందని ఇప్పుడెలా షోకాజ్ నోటీస్ జారీ చేసి తొలగిస్తారని ప్రశ్నించారు. భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉండే ఉద్యోగాన్నే ఇస్తే ఇప్పుడు కావాలనే చైర్మన్ నంద్యాల సుబ్బరాజు తొలగించారని నా కుటుంబానికి దిక్కు ఎవరంటూ మరో ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేసింది.

## శంఖారావం - సూపర్ 6 పథకాలు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా



గూడూరు , మార్చి 20( శ్రీ చక్ర):వాకాడు మండలం గొల్లపాలెం గ్రామం నందు స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలసి బాబు సూపర్ 6 పథకాలు గురించి వివరిస్తున్న పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు %డ% నియోజకవర్గ ఇంచార్జ్ ఒక్క ఛాన్స్ తో రాష్ట్ర ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేసి సొంత ఖజానా నింపుకుంటుందని అన్నారు ఇసుక, సిలికా, మద్యం అమ్మకాల ద్వారా వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కు తరలిస్తున్నారు.ఇప్పటికే మన రాష్ట్రం దేశంలో అన్ని రాష్ట్రాలలో వెనుక బడి ఉంది.రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని చేశారు.కావున ఉమ్మడి కూటమి అభ్యర్థిని గెలిపించుకుని,విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి,కోట మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి, చిల్లకూరు దసరద రామిరెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, ఎస్.కె జలీల్ అహ్మద్,కోకొల్లు మధు యాదవ్,మోహన్ నాయుడు,పవన్ కుమార్, తీపలపూడి రమణయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మేరీగ మురళీధర్






గూడూరు, మార్చి 20( శ్రీ చక్ర):గూడూరు : సేవా తత్పరుడు మగ్ధూమ్ మొహిద్దీన్ అని ఎమ్మెల్సీ, వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో మహమ్మద్ ఫకృద్దీన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 786 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేరిగ మురళీధర్ మాట్లాడుతూ 15 ఏళ్లుగా మగ్ధూమ్ మొహిద్దీన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. తండ్రి పేరుతో ట్రస్ట్ స్థాపించి ఆపన్నులను ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఓ వైపు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూనే మరోవైపు వైసీపీ బలోపేతానికి, మైనారిటీలలో ఐక్యతకు దోహదపడుతున్నారని కొనియాడారు. సామాజిక సేవకు కోటీశ్వరులై ఉండాల్సిన అవసరం లేదని, గొప్ప మనసుంటే చాలని చక్కటి నిదర్శనం మగ్ధూమ్ చేస్తున్న సేవలేనన్నారు. వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మగ్ధూమ్ ను స్ఫూర్తిగా తీసుకుని యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆకాంక్షించారు తనకు ఉన్నంతలో నిరుపేదలకు కోసం తరచూ ఏదో ఒకటి సేవా కార్యక్రమాలను చేస్తూనే వుంటాడని అన్నారు,భవిష్యత్తులో ఇంకా సేవ చేసే భాగ్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని కోరారు. వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆపన్నులను ఉన్నంతలో ఆదుకోవాలనే తపన కలిగిన వ్యక్తి మగ్ధూమ్ భాయ్ అన్నారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మగ్ధూమ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మైనారిటీలపై ఉందన్నారు. ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైసీపీ అధికార ప్రతినిధి ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవాలనే లక్ష్యంతో తన తండ్రి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ట్రస్ట్ తరపున క్రమం తప్పకుండా రంజాన్ మాసంలో సొంత నిధులతో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అతిథుల చేతులమీదుగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్ధూమ్, బాబు రెడ్డి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎండీ. సర్తాజ్, అన్వర్ బాష, వైసీపీ మైనారిటీ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, జీ. జలీల్, షేక్ కాలేషా, అల్తాఫ్, షేక్ బాబు, షబ్బీర్, యస్థాని, గోల్డెన్ గౌస్, సంధాని, అబ్దుల్లా, అర్షద్, కరీముల్లా, ఇమ్రాన్, అమృద్దీన్, గయాజ్ పలువురు పట్టణ మైనారిటీ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దేగ రవి రాఘవేంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమానులు



గూడూరు, మార్చి 20( శ్రీ చక్ర):ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర పుట్టినరోజు వేడుకలు గూడూరు పట్టణంలోని వారి కార్యాలయంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు రవి రాఘవేంద్ర కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు రవి రాఘవేంద్ర ని అభిమానులు మిత్రులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఎంత అభిమానంతో ఈరోజు పుట్టినరోజు వేడుకలు ఏర్పాటు చేసిన వారందరికీ రుణపడి ఉంటానని రాబోయే రోజుల్లో మా సంస్థ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎప్పుడు ఎవరికీ ఏ ఇబ్బంది కలిగిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మా కాని వెంకటేశ్వర్లు ,విజయ్ కుమార్ ,సుబ్బారావు , ఎస్సీ ఎస్టీ సభ్యులు ఎన్వి రమణయ్య, పెంచలయ్య ,మణికుమార్ ,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు .

## జగనన్న సీఎంగా. సంజీవ్ అన్న మూడవసారి సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా గెలిపించడానికి మేము సిద్ధం....



శ్రీ చక్ర ప్రతినిధి: తడ,సూళ్లూరుపేట మార్చి 21 తడ మండలం. తడ కండ్రిగ పంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు ఈరోజు సాయంత్రం తడ కండ్రికలోని ఎస్ఆర్ఎం గ్రాండ్ హోటల్ నందు సమావేశం అవడం జరిగినది ఈ సమావేశంలో 2024 మే 13న జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో సూళ్లూరుపేట శాసనసభ్యులుగా కిలివేటి సంజీవయ్యను తిరుపతి పార్లమెంటు సభ్యులుగా మద్దెల గురుమూర్తి ని గెలిపించడమే లక్ష్యంగా అందరము కలిసికట్టుగా పనిచేసే తడకండ్రిగ పంచాయతీలో 2019 కంటే అత్యధిక మెజార్టీ తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని అందరూ ముక్తకంఠంతో నిర్ణయం తీసుకోవడం ఇది వైసిపి నాయకుల కార్యకర్తల నమ్మకం

## ప్రజలు రక్షణే మా యొక్క బాధ్యత

### గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి

గూడూరు, మార్చి 20( శ్రీ చక్ర):ఎన్నికల సమయంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించేందుకు వారికి రక్షణంగా మేమున్నామని గూడూరు రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం ఎన్నికల నియమావళిలో భాగంగా గూడూరు రూరల్ మండలంలో కేంద్ర బలగాలుతో చెన్నూరు ,విందూరు, గ్రామ పురవీధుల్లో కవాతు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గూడూర్ రూరల్ సి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో కేంద్ర సాయిధ బలగాలతో పోలీసులు కవాతు చేశామన్నారు.పలు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ చేసామన్నారు. గ్రామాలలోని ప్రధాన రహదాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో బ్లాగ్ మార్చి కొనసాగించామన్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు న్విహించడమే లక్ష్యంగా ఆయా గ్రామాల ప్రజలకు ఎలక్షన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

ప్రజల్లో ఉన్న భయందొలననను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే మా యొక్క పోలీసుల లక్ష్యమని ప్రజల్లో భరోసా కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

# ఆరోగ్య విషయాలపై అశ్రద్ధ చేయవద్దు

### -జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ వెల్లడి

కోట మార్చి 20 శ్రీ చక్ర : ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై అశ్రద్ధ చేయవద్దని జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఆరోగ్యంపై అశ్రద్ధ చేయకుండా ఏదైనా లక్షణాలు ఉంటే తక్షణమే సంబంధిత డాక్టర్ను సంప్రదించాలని అన్నారు.కోట పరిసర ప్రాంత వాసులకు ఎన్సీఆర్ నగర్ లోని జనత క్లినిక్ నందు 20 వ తేది నేడు గురువారం ఉదయం 10.00 నుండి 3.00 వరకు నెల్లూరు కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారం తో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ క్యాంపు నందు పాల్గొను సూపర్ స్పెషలిటీ వైద్య నిపుణులు

1.డాక్టర్ . మస్తాన్ వలి - కిడ్నీ వైద్య నిపుణులు
2.డాక్టర్ . నాగరాజా రావు - గుండె వైద్య నిపుణులు
3.డాక్టర్.రవికిరణ్ - జనరల్ మెడిసిన్
4.డాక్టర్ శ్రీనివాసులు - దంత వైద్యులు.

క్యాంపు నందు ఉచిత సదుపాయాలు
1.షుగర్ పరీక్ష
2.ఈసీజీ3.గుండె పరీక్షలు 4. ఎక్సరే
5.ఉచితంగా మందులు ఇవ్వబడును.కావున అందరూ ఈ



చక్కటి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## ఘనంగా శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాల ఊరేగింపు

జీలుగుమల్లి మార్చి 20 (శ్రీచక్ర) :
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి 67వ వార్షికోత్సవ ఉత్సవములలో భాగంగా 4వ రోజు అనగా బుధవారం నాడు మహా గొప్ప అన్న సమారాధన ఏర్పాటు చేసి ఉన్నారు దీనికి ముఖ్య అతిథులుగా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మరియు పోలవరం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిని తెల్లం రాజలక్ష్మి హాజరయ్యారు. అమ్మవారి వేషధారణ కాంతారా వేషధారణతో శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి ఊరేగింపు ఘనంగా కొనసాగించారు ఈ ఊరేగింపులో ప్రజలు పాల్గొని జగదాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని జీలుగుమిల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కక్కిరాల రామారావు, కొప్పుల నాగరాజు, కుసుమ వెంకటేశ్వరరావు, బొంతు భద్రం, గూడెల్లి భాగ్యం, కొత్తపల్లి శ్రీను, చిర్రీ జ్యోతి , సోమగానీ సుజాత, మైలవరపు విజయ కమిటీ సభ్యులు తెలిపారు.

# సోమవరప్పాడు ఘనంగా రామాలయం సీతారామ లక్ష్మణ ప్రతిష్ట



దెందులూరు మార్చి 20 (శ్రీచక్ర)
సోమవరప్పాడులో కోదండ రామాలయంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి, ద్వారపాలక విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా బుధవారం నిర్వహించారు. ఇందుకు సంబంధించి గడచిన నాలుగు రోజులుగా ప్రత్యేక పూజలు, హెూమ కార్యక్రమాలు, ధ్వజస్తంభ విగ్రహ గ్రామోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం అర్చకులు వేదమంత్రాలు పటించగా విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, ఏలూరు పార్లమెంటు వైకాపా అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్ ,మాగంటి వీరేంద్ర ప్రసాద్, సర్పంచి సరిగే నాగరాజు, మాజీ సర్పంచ్ సరిగే పెద్దిరాజు, జడ్పిటిసి సభ్యురాలు నిట్టా లీలా నవకాంతం, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు జితేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విగ్రహ ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## గోపాలపురంలో వనిత విజయం ఖాయం



ద్వారకాతిరుమల. మార్చి 20(శ్రీచక్ర)
ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, ఎంపీ మిధున్రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ నేత పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ద్వారకాతిరుమల మండలంలోని రాజకీయ పరిస్థితులను మిధున్రెడ్డికి వివరించినట్టు రాజబాబు తెలిపారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనితను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తున్నామని, ఆమె విజయ ఢంకా మోగించడం ఖాయమని మిధున్రెడ్డికి వివరించినట్టు చెప్పారు.

## అనుమానంతో వ్యక్తిపై హత్యాయత్నం..

### ప్రాణాపాయ స్థితిలో బాధితుడు

### దాడి చేసిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు



వేలేరుపాడు,మార్చి20(శ్రీచక్ర ):
తన భార్యతో అక్రమ సంబంధం కలిగిఉన్నాడని అనుమానంతో చిచ్చుడి కృష్ణ అనే వ్యక్తి పై కురసం వెంకటేష్ గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు.ఈ సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చినట్లు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు.తెలిపిన వివరాల ప్రకారం చిచ్చుడి కృష్ణ అనే వ్యక్తి తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానాన్ని పెంచుకున్న కుర్సం వెంకటేష్ పథకం ప్రకారం మంగళవారం రాత్రి కృష్ణ పై గొడ్డలితో దాడి చేయడంతో అతనికి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న స్థానికులు హుటాహుటిన వేలేరుపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. కృష్ణ పరిస్థితి విషమిస్తుండటంతో మెరుగైన వైద్యం కోసం కృష్ణను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.గాయపరిచిన వెంకటేష్ కోసం గాలింపు చర్యలు చేపట్టామని,హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు.



## స్పై యాక్షన్ సిరీస్ 'సిటాడెల్'

నటి సమంత పోస్టర్ విడుదల ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్న మరో స్పై యాక్షన్ సిరీస్ 'సిటాడెల్'. ఇందులో వరుణ్ ధావన్, సమంత జంటగా నటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి 'సిటాడెల్: హనీ బన్నీ' అనే టైటిల్‌ని ఖరారు చేస్తూ పోస్టర్‌ని విడుదల చేసింది నిర్మాణ సంస్థ. బాలీవుడ్ ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ నిర్వహించిన ప్రైమ్ వీడియో ప్రెజెంట్స్ కార్యక్రమంలో ఈ వివరాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ...'నేనింతగా యాక్షన్ చేస్తానని ఏనాడూ ఊహించలేదు. కనీసం ఇందులో భాగమవుతానని చివరిక్షణం వరకూ అనుకోలేదు. ఈ సిరీస్ కోసం శారీరకంగా ఎంతో శ్రమించా. రాజ్, డీకే చాలా ప్రతిభావంతులు. అమెరికన్ 'సిటాడెల్'ని భారతీయ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది' అంటూ చెప్పకొచ్చింది. 'ఇదొక అద్భుతమైన స్పై యాక్షన్ థ్రిల్లర్. ఇందులోని సన్నివేశాలు, ప్రేమకథ ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి' అని తెలిపింది సిరీస్ బృందం. కే కే మేనన్, సిమ్రాన్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ ప్రాజెక్టు అమెజాన్ ప్రైమ్‌లో త్వరలో విడుదల కానుంది.

## అల్లు అర్జున్ కి ఆ హీరోయిన్ అంటే చాలా ఇష్టమట.

తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టైలిష్ స్టార్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను ఏర్పాటు చేసుకున్న అల్లు అర్జున్‌తెలుగులో భారీ సక్సెస్ లను అందుకున్నడు.ఇక పుష్ప సినిమాతో పాన్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆయన యాక్టింగ్ చేసిన బాలీవుడ్ జనాలు ఆయనకి అభిమానులుగా మారిపోయారు. ఇక పుష్ప సినిమా సూపర్ డూపర్ సక్సెస్ ని అందుకోవడం తో అల్లు అర్జున్ పైన ప్రెజర్ ఎక్కువగా పెరిగింది.

ఇక దానికి తగ్గట్టుగానే పుష్ప సీక్వెల్ గా ఇప్పుడు పుష్ప 2 సినిమా చేస్తున్నాడు.

## గుంటూరు కారంతో క్రికెటర్ అశ్విన్ ఫిదా



మహేశ్‌బాబు నటించిన సరికొత్త చిత్రం 'గుంటూరు కారం'పై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించారు . ఇదొక వినోదాత్మక చిత్రమన్నారు. తనకెంతో నచ్చిందన్నారు. ప్రధాన నటీనటుల డ్యాన్స్ చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహేశ్ నటించిన 'గుంటూరుకారం' చూడకపోతే చూడండి. ఎంటర్‌టైనింగ్ మూవీ. శ్రీలీల డ్యాన్స్ అదరగొట్టేసింది. మహేశ్‌బాబు మంచి డ్యాన్సర్. ఆయనతో కలిసి శ్రీలీల అద్భుతంగా డ్యాన్స్ చేసింది అని ఓ ఇంటర్వ్యూలో అశ్విన్ చెప్పారు. మహేశ్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రమిది. తల్లి సెంటిమెంట్‌తో యాక్షన్ డ్రామాగా దీనిని తీర్చిదిద్దారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాశ్‌రాజ్, జగపతిబాబు, రమ్యకృష్ణ, జయరాం, మురళీ శర్మ, రావు రమేశ్ కీలకపాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి స్పందనలు సొంతం చేసుకుంది. 'కుర్చీమడతపెట్టి' పాటలో మహేశ్‌బాబు - శ్రీలీల డ్యాన్స్ అభిమానులను ఉర్రూతలూగించింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రస్తుతం ఇది అందుబాటులో ఉంది.

## అశ్వత్థామ బతికుంటే ఎలా?.

షాహిద్ హీరోగా ఫాంటసీ చిత్రం మన పురాణాల్లోని అద్భుతమైన పాత్రను ఈ ఆధునిక యుగానికి పరిచయం చేసేందుకు, థ్రిల్లింగ్ జర్నీని ప్రేక్షకులను ఇచ్చేందుకు పూజా ఎంటర్‌టైన్‌మెంట్ సిద్ధమవుతోంది. ఇంతకు ముందు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' లా.. ఇప్పుడు షాహిద్ కపూర్ హీరోగా.. ఈ మాగ్నమ్ ఓపస్‌ను సచిన్ రవి తెరకెక్కిస్తున్నారు. ఊహకు, వాస్తవాలకు మధ్య ఉండే అద్భుతమైన కథను, గాథను 'అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్' తో చూపించబోతోన్నారు. 'అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్' అనే ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా రూపుదిద్దు కోబోతోంది. ఈ చిత్రం మహాభారతంలోని చిరంజీవి అయిన ఓ యోధుడు (అశ్వత్థామ) కథను చెప్పబోతోంది. ఇప్పటికీ అశ్వత్థామ బతికే ఉన్నారని నమ్ముతుంటారు. వేగవంతమైన సాంకేతిక పురోగతులు, అద్భుతమైన సామర్థ్యాలతో పరిగెడుతున్న ఈ ప్రస్తుత యుగంలో, అశ్వత్థామ ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటాడు అనేది ఈ చిత్రంలో చూపించబోతోన్నారు. అమరజీవిగా ఇన్ని వేల సంవత్సరాలు ఎలా బతికి ఉన్నాడు అనే పాయింట్‌ను కూడా ఇందులో చూపించబోతోన్నారని తెలుస్తోంది. ఇది గతం, వర్తమానం మధ్య జరిగే యుద్ధం అని మేకర్స్ చెబుతున్నారు. హై యాక్షన్ ప్యాక్డ్ సీన్లతో సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దబోతోన్నామని.. ఈ సీన్లు రోమాలు నిక్కబొడుచుకునేలా తెరకెక్కిస్తామని తెలుపుతున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత జాకీ భగ్నాని మాట్లాడుతూ.. మేము చేపట్టే ప్రతి ప్రాజెక్ట్ కేవలం వినోదం మాత్రమే కాదు.. ప్రేక్షకులకు మరిచిపోలేని ఓ అద్భుతమైన అనుభవాన్ని ఇవ్వాలని ప్రయత్నిస్తాం. ప్రేక్షకుల హృదయాలు, మనస్సులపై శాశ్వత ప్రభావాన్ని చూపించేలా ఉండాలని చూస్తాం. 'బడే మియా చోటే మియా' తర్వాత, నేను ఊహించని సినిమా చేయాలనుకున్నాను.





## బిజీ షెడ్యూల్ కారణంగానే చిరు ఆఫర్

నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ వెల్లడి కొందరు అగ్ర హీరోలు తమ సినిమాల్లోని కీలక పాత్రకు ఫలానా నటుడైతేనే న్యాయం చేస్తారని భావిస్తారు. ఎలాగైనా వారితో నటింపజేసేందుకు ప్రయత్నిస్తారు. కానీ, కొన్ని సందర్భాల్లో అది వీలుపడదు. ఎవరినైతే యాక్ట్ చేయించాలని అనుకుంటారో వారు అప్పటికే ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండడంతో డేట్స్ ఖాళీ లేక వచ్చిన అవకాశాన్ని సున్నితంగా తిరస్కరిస్తారు. ఇలా జరగడం అన్ని చిత్ర పరిశ్రమల్లో సాధారణమేగానీ దాదాపు నాలుగేళ్ల తర్వాత.. అదే హీరో అదే నటుడికి మరో ఆఫర్ ఇవ్వగా.. ఆ యాక్టర్ తొలుత ఏ ప్రాజెక్టు వల్ల తిరస్కరించారో రెండోసారి కూడా అదే మూవీ వల్ల 'నో' చెప్పడమనేది అరుదు. టాలీవుడ్ ప్రముఖ హీరో చిరంజీవి తన సినిమాల కోసం మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను సంప్రదించగా ఆయన తిరస్కరించారు. నాటి సంగతులను పృథ్వీరాజ్ తాజాగా పాల్గొన్న ఇంటర్వ్యూలో నెమరువేసుకున్నారు.

హిస్టారికల్ ఫిల్మ్ 'సైరా'లో ఓ పాత్ర కోసం చిరంజీవి నన్ను సంప్రదించారు. అందులో నటించాలనే ఆసక్తి ఉన్నా సాధ్యపడలేదు. 'సర్ నేను ఆడుజీవితం అనే లార్జన్‌దేన్ లైఫ్ సినిమా చేయబోతున్నా. కాల్షీట్లు మొత్తం దానికే కేటాయించా' అని చెబితే ఆయన పరిస్థితి అర్థం చేసుకున్నారు. కొన్నాళ్ల తర్వాత తాను హీరోగా తెలుగులో 'లూసిఫర్' రీమేక్‌ను తెరకెక్కించాలని కోరారు. 'సైరా' సమయంలో ఏదైతే సమాధానం చెప్పానో 'లూసిఫర్' విషయంలోనూ నేను అదే చెప్పడంతో ఆయన షాక్ అయ్యారు. ఆయన అడిగిన టైమ్‌కి నేను 'ఆడుజీవితం' సినిమాకి సంబంధించి వేరే పనుల్లో బిజీగా ఉండేవాణ్ని' అని పృథ్వీరాజ్ తెలిపారు. చిరంజీవిలానే రామ్‌చరణ్ జెంటిల్‌మ్యాన్ అని పేర్కొన్నారు. విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన పృథ్వీరాజ్ 'లూసిఫర్'తో దర్శకుడిగా మారారు.

ఈయనకు కుదరకపోవడంతో ఆ చిత్రాన్ని చిరంజీవి హీరోగా 'గాడ్ ఫాదర్' పేరుతో డైరెక్టర్ మోహన్ రాజా తెలుగులో తెరకెక్కించారు. బతుకుదెరువు కోసం కేరళ నుంచి సౌదీకి వలసవెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవితాధారంగా తెరకెక్కించిన చిత్రమే 'ఆడుజీవితం'. డైరెక్టర్ పదహారేళ్ల కల ఇది.

ఇందులో బానిస జీవితాన్ని అనుభవించే వలస కూలీగా కనిపించనున్నారు పృథ్వీరాజ్. విదేశాలకు వలసవెళ్లిన వ్యక్తులు బతకటం కోసం ఎలాంటి కష్టాలు ఎదుర్కొంటారు? పాస్ పోర్టులు లాక్కొని వారిని బానిసలుగా ఎలా మార్చుకుంటారనేది ఈ సినిమాలో చూపించనున్నారు.

## బుచ్చిబాబు సినిమా షురూ



**- రామ్‌చరణ్‌తో ఆర్‌సి-16గా మొదలు**

**-తరలివచ్చిన సినీ ప్రముఖులు**

'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ ఓ ప్రాజెక్ట్ ఓకే చేసిన క్రమంలో.. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ప్రముఖ దర్శకుడు శంకర్, సుకుమార్, చిరంజీవి, అల్లు అరవింద్, బోనీకపూర్‌తోపాటు పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం రామ్‌చరణ్ మాట్లాడారు. అతిథులకు కృతజ్ఞతలు చెప్పారు. బుచ్చిబాబు రాసిన కథ తనకెంతో నచ్చిందన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఎంటర్‌టైన్ అవుతారన్నారు. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమా సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. రామ్‌చరణ్ పాత్ర పవర్ ఫుల్‌గా ఉండనుంది. జాన్వీకపూర్ కథానాయిక. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. ఆర్‌సి16గా ఇది ప్రచారంలో ఉంది. 'పెద్ది' టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలు కానుంది. రామ్‌చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' పనుల్లో బిజీగా ఉండగా, 'దేవర' కోసం జాన్వీ వర్క్ చేస్తున్నారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి,నిర్మాత అల్లు అరవింద్, నిర్మాత బోనీ కపూర్, దర్శకుడు సుకుమార్, హీరోయిన్ జాన్వీ కపూర్, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్.. అలాగే ప్రస్తుతం రామ్ చరణ్‌తో సినిమా చేస్తోన్న డైరెక్టర్ శంకర్ వంటి ప్రముఖులెందరో హాజరయ్యారు.

వీరంతా ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా రామ్ చరణ్, జాన్వీ కపూర్ కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి. ఈ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఫొటోలను మెగా ఫ్యాన్స్ షేర్ చేస్తూ.. టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతున్నారు.

# తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి

– పశ్చిమగోదావరి జిల్లా నర్సాపూర్ పార్లమెంట్
–బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం



భీమవరం మార్చి 20( శ్రీ చక్ర )
తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపూర్ పార్లమెంట్ కార్యవర్గ సమావేశం మరియు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం భీమవరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మశ్రీ బుచ్చిరాంప్రసాద్ గారు భీమవరం మాజీ శాసనసభ్యులు ప్రస్తుత జనసేన పార్టీ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కో ళ్ల నాగేశ్వరరావు జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనకరాజు సూరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాహో కోశాధికారి వేంద్ర శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ మని సూర్యనారాయణ,ముత్య సత్యనారాయణ జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమలు చంద్రశేఖర్ బ్రాహ్మణ కోపరేటివ్ స్టేట్ సొసైటీ మాజీ చైర్మన్ మైలవరపు శర్మ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ యామిజాల నరసింహమూర్తి, బ్రాహ్మణ సాధికార సమితి పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ చెరుకుపల్లి సంతోష్ జనసేన పార్టీ జిల్లా నాయకులు వేలూరు బుజ్జి వేలూరి శ్రీధర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజుగారు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యంగా ఈ మనీ సూర్యనారాయణ మాట్లాడుతూతెల ుగుదేశం పార్టీ 2014 అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం అప్పటి ముఖ్యమంత్రి బ్రాహ్మణ హితేషి బ్రాహ్మణ బంధు నారా చంద్రబాబునాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 285 కోట్ల రూపాయలను కార్పొరేషన్ ద్వారా లక్ష పదివేల బ్రాహ్మణ కుటుంబాలకి అందజేయడం జరిగింది అని తెలియజేశారు. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా సుమారు 85000 బ్రాహ్మణ కుటుంబాలకి రుణాలు ఇచ్చి ప్రస్తుతం 100 కోట్ల టర్న్ అవర్ ని క్రెడిట్ సొసైటీ చేరుకుంది అని తెలియ చేశారు.

భీమవరం మాజీ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ బ్రాహ్మణ ఆశీర్వచనం వల్ల తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి విజయం సాధిస్తుందని మీ అందరి ఆశీర్వచనాలు మాకు కావాలని నిత్యం దేవుడితోపాటు మిమ్మల్ని కూడా మేము పూజించుకోవాలని లోకాసమస్తా సుకి నో భవంతు అని బ్రాహ్మణుడు ఎప్పుడు కూడా లోక కళ్యాణం కోసమే ఎదురు చూస్తుంటారని అలాంటి బ్రాహ్మణులు వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా ఇబ్బందులు పడ్డారని బ్రాహ్మణ కార్పొరేషన్ వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అని మరలా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యాక బ్రాహ్మణ కార్పొరేషన్ మంచి అభివృద్ధిలోకి తీసుకువచ్చే విధంగా మేమందరం చర్యలు తీసుకుంటామని భీమవరంలో బ్రాహ్మణులు సమావేశం పెట్టుకోవడానికి కూడా వీలు లేకుండా వైసిపి ఎమ్మెల్యే రౌడీ రాజ్యం చేస్తున్నాడని బ్రాహ్మణులందరికీ నేను అండగా ఉంటానని బ్రాహ్మణ అందరూ కలిసి కూటమిని గెలిపించాలని తెలియజేశారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్రాహ్మణ
సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్ గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించే విధంగా మేనిఫెస్టో ఉంటుందని తెలియజేశారు ప్రతి దేవాలయంలో ఒక బ్రాహ్మణుడికి ధర్మకర్తగా ఆకాశం ఇచ్చే విధంగా నారా లోకేష్ మాట ఇచ్చారని తెలియజేశారు. అలాగే ప్రతి నియోజకవర్గానికి ఒక అపరకర్మల భవనాన్ని నిర్మించడానికి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా నిధులు విడుదల చేస్తామని తెలియజేశారు ప్రైవేటు దేవాలయాల్లో ఉంటున్న అర్చకులకి కనీస వేతనం చెల్లించే విధంగా ఒక జీవో తీసుకొచ్చి బ్రాహ్మణులకు మేలు చేకూరుస్తామని తెలియజేశారు గత ప్రభుత్వాల్లో బ్రాహ్మణులు ఎవరైతే వివాహం చేసుకుంటున్నారో వారికి కార్పొరేషన్ ద్వారా కొంత ధనాన్ని అందజేయడం జరిగింది మరల ఈ పథకాన్ని ప్రారంభిస్తామని తెలియజేశారు

# ప్రపంచంలో పక్షి జాతిలో అతి చిన్న ప్రాణి పిచ్చుక

సేల్ ఫాన్స్ వాడకాన్ని తగ్గించి రేడియేషన్ తగ్గిద్దాం



భీమవరం, మార్చి 20( శ్రీ చక్ర )ప్రపంచంలో పక్షి జాతిలో అతి చిన్న ప్రాణి పిచ్చుక అని, సేల్ ఫోన్ ఉపయోగించడం వల్ల వాటివల్ల వస్తున్న రేడియేషన్ ద్వారా పిచ్చుకలు అంతరించిపోతున్నాయని సర్ సివి రామన్ స్కూల్ ప్రిన్సిపల్ పి సరిత అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో సివి రామన్ స్కూల్లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ సరిత మాట్లాడుతూ పిచ్చుకలను సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని, సేల్ ఫాన్స్ వాడకాన్ని తగ్గించాలని, రేడియేషన్ నుంచి పిచ్చుకలను కాపాడుకుందామని అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వేసవికాలంలో పక్షులకు తాగడానికి నీరు గింజలను ఒక పాత్రలో ప్రతి ఇంటి ముందు అవరణలో పెట్టి పక్షులను సంరక్షించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పక్షుల ప్రాధాన్యతపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయత్రీ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం 36వ వార్డు నుండి జనసేన పార్టీలోకి చేరికలు





భీమవరం మార్చి 20 (శ్రీ చక్ర ) పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో .బుధవారం సాయంత్రం ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు గారు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు సమక్షంలో సుమారు 100 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.స్థానిక 36 వార్డు నుంచి పార్టీలో జాయిన్ అయ్యారు.జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ వారు పెట్టే ఇబ్బందులు చూసి ప్రజలే స్వచ్ఛందంగా ఈ పార్టీలోకి జాయిన్ అవుతున్నారని అన్నారు . మీరందరూ రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులుకి గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేసి ఆయనను గెలిపించాలని కొరారు.ఉమ్మడి అభ్యర్థి అంజిబాబు మాట్లాడుతూ ఈ దుష్ట పాలనను రాబోయే ఎన్నికల్లో అంతమోందించాలని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పిఎసి సభ్యులు కనకరాజు సూరి,పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్ర శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి హరి,మాజీ కౌన్సిలర్ తాతరాజు, రాష్ట్రా ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ బండి రమేష్ కుమార్, చెన్ను శ్రీను, ములుగుర్తి శ్రీను, చెన్ను చందు , గందరపు శ్రీకాంత్ ,పోలిశెట్టి పవన్, దూది రాము, కట్రెడ్డి రాము, కాళి శేఖర్, రామాయణ శ్రీనివాస్ , అరుగోలను పద్మ, మీనాక్షీ, శ్యామాల ,కల్పన ,ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కథ చిత్రాల కథ నాయకుడు శోభన్ బాబు



భీమవరం మార్చి 20( శ్రీ చక్ర )
అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి అధ్వర్యంలో నటభూషణ్ శోభన్ బాబు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సేవా సమితి కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ శోభన్ బాబు అభిమాన సంఘాన్ని భీమవరంలో ఏర్పాటు చేసి ఆ సమితి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు శోభన్ బాబు మా సమితిని గుర్తించి అనేక మార్లు అభినందించారని అన్నారు. ఆయన మరణం సినీ ప్రపంచానికి తీరని లోటని, ఆయన మరణించి 16 ఏళ్లు అయినా శోభన్ బాబు పేరిట సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఇక మీద కూడా చేస్తూనే ఉంటామని నివాళులర్పించారు. కుటుంబ కథ చిత్రాలకు కథ నాయకుడిగా శోభన్ బాబు నటన ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని అన్నారు.కంచర్ల భాస్కరరావు గుప్తా,బొండా రాంబాబు,స్వాతి భాస్కరరావు,అడ్డాల సత్యనారాయణ ,కారుమూరి సుబ్బారావు, ఇందుపు కరుణకుమార్, గదాం నాని, వంగా జీవా, ప్రసాద్, ఆటో శ్రీను, నివాళులు తెలిపారు

# ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాలి

ఆచంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వామి నాయుడు

పెనుమంట్ర మార్చి 20( శ్రీచక్ర ) సార్వత్రిక ఎన్నికలు నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత బూత్ లెవెల్ అధికారి నుండి మండల స్థాయి అధికారి వరకు ఉందని ప్రతి ఒక్కరూ అమలు చేయాలని ఆచంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వామి నాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం అభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంకా ఎక్కడైనా ఫ్లెక్సీలు గాని బ్యానర్లు గాని పథకాలు గాని తొలగించాల్సిన ఉంటే తక్షణమే తొలగించాలని ఆయన హెచ్చరించారు. వ్యక్తిగతంగాను ఆఫీసుల్లోనూ కార్యాలయాల్లోనూ ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారానికి సంబంధించి పార్టీలకు సంబంధించి వాటిని అన్నిటినీ తొలగించాలని వాటిని ఏర్పాటు చేసుకోవాలంటే వారు మళ్లీ ఎన్నికల అధికారికి దరఖాస్తు చేయవలసి ఉంటుందని ఆ ఇంటి యజమాని అనుమతి పత్రం ఆధార్ కార్డు పన్ను రసీదులు సైతం జత చేయవలసి ఉంటుందన్నారు ఏర్పాటుచేసిన బోర్డుకు ఆయా పార్టీ అభ్యర్థుల ఖర్చుల జాబితాలో చేర్చవలసి ఉంటుందన్నారు. దీంతో గ్రామాల్లో పూర్తి స్థాయిలో వాటిని తొలగించి దరఖాస్తు చేసుకున్న వారికి పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మి కళ్యాణి ఎంపీడీవో పద్మజ నోడల్ అధికారులు సచివాలయ కార్యదర్శులు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలి

-. ప్రిన్సిపల్ సత్యనారయణ




భీమవరం, మార్చి 20 (శ్రీ చక్ర) ఓటు విలువ తెలుసుకుని, ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సకుమళ్ళ సత్యనారాయణ అన్నారు. కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు విలువ - ఓటు వినియోగం అంశంపై సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రిన్సిపల్ సత్యనారా యణ మాట్లాడుతూ కొత్తగా ఓటర్లుగా వచ్చిన విద్యార్థులుగా ఓటుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అద్వితీయమని అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జితేంద్ర ల్, కామర్స్ హెడ్ బొమ్మదేవర ప్రభాకర్, ప్రొపెసర్ లావణ్య మాట్లాడుతూ ఓటు రాజ్యాంగ ప్రకారం లభించిందని, దానిని గౌరవించి నిజాయతీగా ఓటు వేయాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.

# టీడీపీకి వంగవీటి రాధా గుడ్ బై . ఆ పార్టీతో చర్చలు..?



ఏపీలో రాజకీయాలు వేడెక్కాయి. అన్ని రాజకీయ పార్టీలు దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. అధికార వైసీపీ 175 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షం అయిన టీడీపీ పొత్తులో భాగంగా మరో 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.రాజకీయ పార్టీలన్నీ కూడా గెలుపు గుర్రాలనే బరిలోకి దించాలని భావిస్తున్నాయి. ఈక్రమంలో టికెట్ దక్కని నేతలు తమ పార్టీలను వీడి, టికెట్‌పై హామీ ఉన్న పార్టీల్లోకి జంప్ అవుతున్నారు.ఇదిలా ఉంటే.. టీడీపీలో టికెట్ దక్కుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్న వంగవీటి రాధాకు నిరాశ ఎదురైంది. విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గంలో రాధాకు టికెట్ కేటాయిస్తారని ఆయన అనుచరులు భావించారు. అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో రాధాను పక్కన పెట్టి వేరే అభ్యర్థులను చంద్రబాబు ప్రకంటించారు. రాధాకు మరోసారి మొండిచేయి ఎదురైంది. దీంతో ఆయన టీడీపీని వీడి వైసీపీలో చేరుతున్నారనే ప్రచారం జరిగింది.వైసీపీలో చేరితే మచిలీపట్నం పార్లమెంట్ స్థానాన్ని ఇస్తామని రాధాకు ఆఫర్ చేసినట్టు వార్తలొచ్చాయి. అయితే రాధా వైసీపీలోకి వెళ్లడానికి పెద్దగా ఆసక్తి కనబరచలేదు. తాజాగా రాధా టీడీపీని వీడి పవన్ కల్యాణ్ జనసేన పార్టీలో చేరడానికి రెడీ అవుతున్నారని సమాచారం అందుతోంది. ఈ మేరకు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి రాధాతో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది.బాలశౌరి ఇటీవల అధికార వైసీపీని వీడి జనసేనలో చేరారు. ఆయన వచ్చే ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా జనసేన తరుఫున పోటీ చేయడానికి సన్నద్ధం అవుతున్నారు. దీంతో ఎలాగైనా రాధాను జనసేనలోకి తీసుకురావడానికి బాలశౌరి ప్రయత్నాలు చేస్తున్నారు. రాధా జనసేనలో చేరితో అవనిగడ్డ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం అందుతోంది. రాధాను జనసేనలోకి తీసుకువచ్చి అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ కేటాయించేలా జనసేన నాయకత్వంపై బాలశౌరి ఒత్తిడి పెంచుతున్నట్లు సమాచారం. మరి రాధా టీడీపీని వీడి జనసేనలో చేరతారో లేదో చూడాలి.

# పిఠాపురం రాజకీయం.. మరో ట్విస్ట్ ఇచ్చిన వర్మ

జనసేనాని పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీ చేసే అవకాశాలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై ఆలోచిస్తున్నట్టు పవన్ కళ్యాణ్ స్వయంగా చెప్పారు.పొత్తులో భాగంగా జనసేనకు రెండు ఎంపీ సీట్లు కేటాయించగా, ఒకటి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కు ఖరారైంది. ఉదయ్ కాకినాడ పార్లమెంటు స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. మిగిలిన ఒక్క ఎంపీ స్థానం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేసే అవకాశాలు లేకపోలేదు.అయితే పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీ చేస్తే, పిఠాపురం అసెంబ్లీ బరి నుంచి తాను పోటీ చేస్తానని వర్మ వెల్లడించారు.
అయితే చంద్రబాబుకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయానికి సహాయ పడతానని స్పష్టం చేశారు. పొత్తులో భాగంగా కూటమి గెలుపు కోసం శ్రమించాలని టీడీపీ నేతలను కోరారు. "వేరే వాళ్లు పోటీకి దిగితే టీడీపీ నుంచి నేనే పోటీ చేస్తా.. పవన్ ఎంపీగా వెళ్తే నన్ను పోటీ చేయమని చంద్రబాబు చెప్పారు" అని వర్మ తేల్చి చెప్పారుపిఠాపురం నుంచి పోటీ చేయడంపై పవన్ కళ్యాణ్ ఆలోచిస్తూ ఉన్నారు. బీజేపీ నాయకత్వం తనను ఎంపీగా పోటీ చేయమని చెప్పిందన్నారు పవన్. ఒక వేళ అమిత్‌షా చెప్తే తాను కాకినాడ ఎంపీగా పోటీ చేస్తానని పవన్ తెలిపారు. తాను ఎంపీగా పోటీ చేస్తే, పిఠాపురం ఎమ్మెల్యేగా ఉదయ్ పోటీ చేస్తారని పవన్ చెప్పారు. పవన్ కాకుండా వేరే ఎవరు పోటీ చేసినా కూడా ఒప్పుకోనని ఎస్వీఎస్ఎన్ వర్మ అంటూ ఉన్నారు.

Printed published and own by him Dr. Kongarapu Ganapathi - 9494451230 D.No 1/164 Balanki street, Paalakonda - 532440. Office address D-NO 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003 Editor kogarapu ganapathi, RNI : APTEL 2013/54721. New Editor: Guguloth Veeranna - 6300654421, Editor in Chief: Danuri Srinivas - 9441500341